

# అమ్మకు జేజేలు...

## బాలగేయాలు



ఎన్.వి.ఆర్. సత్యనారాయణమూర్తి B.SC., M.A.,B.Ed.

బాలసాహిత్యానుస్రష్ట, బాల సాహితీ రత్న

# అమ్మకు జేజేలు

నాకు పుడమిలో జన్మను ఇచ్చిన
అమ్మకు జేజేలంటాను!
నాకు రక్తమును పంచి ఇచ్చిన
అమ్మకు జేజేలంటాను!
నాకు పాలిచ్చి ప్రేమతో పెంచిన
అమ్మకు జేజేలంటాను!
నాకు ఇష్టమగు వంటలు చేసే
అమ్మకు జేజేలంటాను!
నాకు కష్టములు వస్తే ఏడ్చే
అమ్మకు జేజేలంటాను!
నాకు ముస్తాబును చక్కగ జేసే
అమ్మకు జేజేలంటాను!
నాకు ధైర్యమును చెప్పుచు ఉండే
అమ్మకు జేజేలంటాను!
నాకు మేలును నిరంతరం కోరే
అమ్మకు జేజేలంటాను!
నాకు దేవతగనే భావించే
అమ్మకు జేజేలంటాను!

# మాతృవందనం

భరతమాతా భరతమాతా
వందనము ఓ కన్నతల్లీ!
ధీర పురుషుల వీరమాతా
వందనము ఓ కన్నతల్లీ...
జీవ జలముల దివ్యధాత్రీ
వందనము ఓ కన్నతల్లీ...
పాడిపంటల కల్పవల్లీ
వందనము ఓ కన్నతల్లీ...
భిన్న మతముల మాతృమూర్తీ
వందనము ఓ కన్నతల్లీ...
సహనమున్న ప్రేమమూర్తి
వందనము ఓ కన్నతల్లీ...
సత్యాహింసల శాంతి దేవత
వందనము ఓ కన్నతల్లీ...
పుణ్య చరితా పరమ పావని
వందనము ఓ కన్నతల్లీ !



# పెట్టుబడిలేని దానం!

పెట్టుబడిని పెట్టకుండ
చెయ్యగలవు ఒక దానం
అది చెమటోడ్చే దానం
అదే... అదే... శ్రమదానం!
పెట్టుబడిని పెట్టకుండ
చెయ్యగలది ఇంకొకటది
అది తెలివిని పెంచేదే
అది... నీ... విద్యా...దానం!
పెట్టుబడిని పెట్టకుండ
ఇచ్చేదది ఎర్రనిదది
అది రక్తం... నీ రక్తం!
చెయ్యగలగు దానం అది...
పెట్టుబడిని పెట్టకుండ
నీవు సృష్టింపబడ్డ
దేహంతో చేయవచ్చు
వీలు వెంట ఒక దానం!



# ఆనందాన్ని పంచుకోండి!

చేతిపనులు చేయుటకు
కాళ్ళు లేకపోతే ఏం...??
ఒక చేతి ఆటకు
రెండవ చెయ్యి లేకపోతే ఏం...??
శ్రావ్యంగా పాడటానికి
కళ్ళు లేకపోతే ఏం...??
పనిపాటలు చేసుకుందుకు
మాటలు రాకపోతే ఏం...??
వికలాంగము వున్నవారికి
వివేకం తక్కువంటారా?
వికలాంగము ఆనందానికి
భంగం అనుకొంటారా ?
ఏ భావనకైనా ఆధారం
మనస్సే ప్రదానం...
మనస్సున్న ప్రతి వ్యక్తి
ఆరాధనానికి అర్హుడు



# పిడుగు

మాట్లాడే భాషవేరు
రాసే భాషిం కొకటిగ
తెలుగువారి బాధ చూచి
తెగువ జూపినాడు గిడుగు

రెండు ఒకటే అయితే
అందరికి సులభం అని
శ్రీకారం చుట్టి ఇతడు
ఛాందసులకు అయ్యె పిడుగు



సవర భాషలిపి కూర్చెను
వ్యాకరణం సృష్టించెను
గిడుగు పిడుగు అనిపించెను
తెలుగు తేజమును పెంచెను

గిడుగు అతని ఇంటిపేరు
రామ్మూర్తిట అసలుపేరు
అతని బిరుదు రావు సాహెబ్
తెలుగు భాషలో నవాబు

---

# "ప్రకాశం"



అతని చరిత్ర
చదివితే మనస్సుకు వికాసం...
అతని ధైర్యం ఆకాశం...
పేరులోనే వుంది ప్రకాశం...
గంటలాగ మ్రోగే ఆ పేరు
టంగుటూరు ప్రకాశం!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ammaku+Jejelu**

* * *